క. ద్రోణాచార్యుల కనయగు, జాణన్ మద్గురువరేణ్యు స్మరియించి కడు
న్నాణేముగ నతనిశిష్యుల, పోణిమి మీకిపుడు దృశ్యముగ నొనరింతున్.

( నిష్క్రమించును ) ( ప్రస్తావన )

[ అంతట ద్రోణుఁడును బాండవులును బ్రవేశింతురు ]

ధర్మ—చిత్తము తరువాతి సంగతి సెలవిండు.

ద్రోణు—అట్టిరి వ్రగమును నగ్నిదేశ్యునొద్ద సహాధ్యాయులమై చదువుచు నీరక్షీరంబులం
బోలె మెలంగుచుండ నొక్కనాఁడు ద్రుపదుండు నన్నుం జూచి,

గీ. " ఏను బాంచాలదేశము నేలునప్పు, డయ్యెడను నేగుదెంచి మాగండ యుండి
నన్నునన్ బోలె రాజ్యంపు మన్ననలను, నొంది నాకుఁ గృతార్థత నొసఁగవలయు."

అని ప్రార్థించెను.

భీము—అది యుచితమే కదా ?

గీ. ప్రుడమి నేలుపులే కదుఁ బూజ్యతములు, గాని లోఁ మాగసంగ మహానుభావు
లగియు నట్లుండ సహస్రాసు లధికమిత్రులే, లట్టి మిమ్ముఁ బూజించుటకన్నఁ గలదె?

తరువాతి సంగతి సెలవిండు.

ద్రోణు—పదంపడి కొంతకాలమునకు నేను విద్యాసమాప్తం బొనరించి వివాహంబు చే
సికొని పుత్రోదయమునందనై ధనార్జనంబునకై పరశురాము నికటమ్మున కరుగఁ
యా నయ్యవసరుండు.

క. " ధనమెల్లఁ బంచియిచ్చితి, ననఘు లనేక యాచకులకు నవనీతల మె
ల్లను గశ్యపునకొసంగితి, నను నేటికిఁ జూడ వచ్చినాఁడవు దవుడా ?

కానిమ్ము మించినదానికేమి ? " నాశరీరంబును నస్త్రమ్ములును నిప్పటికి నిలిచి
యున్నయవి. ఇందు నీ కెయ్యది వలయు నదియ పరిగ్రహింపు " మనవుఁడు
సంతసించి శస్త్రాస్త్రమ్ము లయ్యనఘునివలనఁ బరిగ్రహించి బాల్యమిత్రుండగు
ద్రుపదుని పాలికిం బోయితి ;

అర్జు—(తనలో) ఓహో ! ఇయ్యనఘుఁ డొక్కచోట నే విద్యనభ్యసింపలేదు. తాతం
బోలె భార్గవునకుఁ గూడ శుశ్రూష చేసి కొన్నివిశేషములు గ్రహించి
యున్నాఁడు. (ప్రకాశము) చిత్తము. తరువాత ద్రుపదుండు కంటకాంతరమున
మిమ్ము నెఱుఁగక నికృష్టరాజోచితం బగు ధనమెంతం గనఁజేసెను గాఁ
బోలును.

ఉ. పాలడుగంగ నర్జునుఁడు వచ్చినచో నిటులాడ వచ్చుఁ దా
నాలకునై విరాటు భటుఁడైకద? కావలె నిప్పు డందుకై
యాలము సేతకుం గలదె? యుద్ధము, పిన్నటఁ జూముకొంద మా
కాలగళాధికున్ దొరయఁగా దొరలెవ్వరో? యోచ్చతింపుమా?

దుర్యో—(తనలో) అప్పుడే యీముసలి పాండవపక్షపాతముం జూప మొదలుపెట్టి నాఁడు. (ఆలోచించుట నటించును)

కర్ణ—(ఎకసక్కెముగా) ఏమీ! నిజముగా నతఁ డర్జునుఁడేయైన నతనిని జంప వారేలేరా?

చ. అతనికె కాక యందఱికి నస్త్రగురుండు ఘటోద్భవుండు, నీ
వతులితవిక్రముండవు మహాహవదక్షుఁడ, విట్టిమీకునున్
బ్రతి గురుపుత్రుఁడున్ గృపుఁడు పాండవపక్షముఁబూని మీరు నీ
చత మతి రోయ రేనతనిజంపుటకే నొకరుండఁ జాలుదున్.

అశ్వ—(పరిహాసముగా) నీవు చాలినదియు లేనిదియుఁ బాంచాలీపరిణయంబును ఘోషయాత్రయును సంపూర్ణముగా నెఱుఁగుదు. దానికేమి? (దుర్యోధనుదిక్కు) నరేంద్రా! ఇంతకును నతఁ డర్జునుఁడా? కాఁడా? యనునది వివాద్యాంశము. నిక్కముగా నర్జునుఁడే యైనను విరటునుచరుం డగుకతన మనము ము న్నొనర్చికొన్న సమయ మతని కిప్పట్టునఁ బ్రతిబంధకము గానేరదు. ఏమందువా?

శా. న్యాయం బంటినొ యేమి హేతువుననో నాతండ్రియు న్నేను గాం
గేయుండున్ గృపుఁడు న్నిరంతరముఁ దత్క్షేమంబు కోరింతు మిం
తే యశ్వా నిక్కమునైనను బరులయాదేశంబునం దుంటఁ గా
దే? యేదుష్కృతికైన సిద్ధముగ మే మిందుంటిమో భూవరా?

చ. విరటునిగోవులన్ బృథగ వీరులమం చొకపేరు పూని ని
ష్కారణులమై హరించుటయు కాక నిరాగను లైనగోపబా
లురఁ బడమోఁదు టెవ్వరును లోకులు మెచ్చెడి మేటికర్జమే?
నరులు పరానువర్తులు బొనర్చనిదుష్కృతు లున్నె? భూవరా?

కర్ణ—(కోపముతో) అంతతోఁ గట్టిపెట్టుము. నీయుపన్యాసమునకు నెల్ల ఫలితార్థమతఁడు పరాధీనుఁడౌ గనుక నతనికిప్పట్టున సమయభంగ విచారణం బనావశ్యకమని తేలినది. (దుర్యోధనుదిక్కు) మిత్రమా? నీగలహృదయము నీకు స్పష్టముగాఁ దెలిసినదిగదా!

ఉ. ఎత్తెను చాప మాతఁడు, డొకయేటున నీతఁడు త్రుంచె వెండి తా
నెత్తె నితండు త్రుంచె నిటులెత్తుటయే తడ వెన్నిమాఱులో
తుత్తునియల్ పొ ర్చె నరి తూఁగు నెవం డిఁకఁ బార్థుతోడ లో
కోత్తరుఁ డాతఁడిం దొరయు యోధులు నున్న జగత్త్రయంబునన్.

ద్రోణు—(ఆశ్చర్యముతో) అవురా! యితని శరలాఘవము!

క. చాపమ్ముఁ ద్రుంచి శీఘ్రక, చాపమ్ము గ్రహించునంత శాంతనవునిఁ బెం
దూపులఁ గొన్నిటఁ బార్థుం, డాపన్నునిఁ జేసి తాని నదె యొద్దఁజనున్.

అశ్వ—(కర్ణునితో నెకసక్కెముగా)

ఉ. పార్థునిలావు నీ కెఱుఁగ వచ్చెనె? యిప్పటికేని, కాలపు
న్వార్థమె యా వాఁగ నాకఁ డిటు వచ్చెడి తోవికిఁ గల్గుకూరిమిన్
సార్థకమున్ బొనర్ప సమయం బిదియే యెదిరించి నిల్వ ప్ర
త్యర్థిని గెల్వ లేనిబిరుదమ్ములు నమ్ములు కావె యేరికిన్

దుర్యో—(తనపైకి వచ్చుబాణమ్ముల నిపుణముగా వారించుకొనుట నటించును.)

కర్ణ—(సంరంభముతో) రాజా! నేనుండఁగా నీవెందుకు వారించుకొనవలెను? (కొంత
ఎడ నిలిచి పోటుట నటించును)

దుర్యో—ఏమీ! ఈనాఁడితని విక్రమం బపక్రమంబుగా నెగడుచున్నదే! (యు
ద్ధసన్నద్ధుఁడగును)

అశ్వ—(తనలో) ఏనాఁ డతనివిక్రమము పరాక్రమము గాకున్నది? మన కెప్పటి కప్పుడే
క్రొత్తగాఁ గన్పట్టును.

అర్జు—(పరివేశించి) విరాటనందనా! అదె సుయోధనుఁడు మనకుం జేఁ జిక్కియున్నాఁ
[డు. ఆదమ్మటు పంపుము.

ఉత్త—(అలసటతో)

చ. ఎడ యొకయింత లే దొకటె యేయుట యే నిఁక నిల్వఁజాల మేన్
వడవడ లాడఁగాఁ దొడఁగె వారువముల్ కడు డస్సె నుంక యొ
క్కెడ శ్రమ దీర్చి కొంద మిటు లేకముఖంబుగఁ బోరు సల్పి యొ
వ్వఁడు బడలండు లోకమునఁ బార్థులె? పార్థివులెల్ల నర్జునా!

అర్జు—(మీఁదఁ జేయి వైచి) రాజనందనా! కడుంబడలితివి. ఇఁకఁ గష్టించినంతకా
దుగదా? అందు కొంతకాలమేనియు నవసరము లేదు.

మ. అదె రారా జతనిన్ బరాభవము చేయన్ గాల మేతెంచె దు
ర్మదుఁ డీతండు గణింపఁ డేరిని మహామాత్సర్యపర్యాత్ముఁడై, డి

| | | | |
|---|---|---|---|
| మనోహరి డిటో | 0-12-0 | ప్రతాపరుద్రీయం నాటకం | 1 0 0 |
| శ్రీ సీతారామ డిటో | 1-0-0 | సత్యహరిశ్చంద్ర | 0 8 0 |
| పాండవజననం తి॥ వేం॥ | 0 8 0 | ప్రహ్లాదనాటకం | 0 5 0 |
| పాండవప్రవాసం డిటో | 0 12 0 | శాకుంతల | 0 12 0 |
| పాండవ విజయం | 0 12 0 | తారా శశాంకవిజయంనాటకము | 0 10 0 |
| పాండవాశ్వమేధము | 0 12 0 | సతీసంయుక్త | 0 14 0 |
| పాండవోద్యోగము | 0 10 0 | యాచసూరేంద్రవిజయం | 0 10 0 |
| లీలావతీ నాటకం | 0 8 0 | శశికళాసుదర్శనం | 0 8 0 |
| విషాద సారంగధర ధ॥ కృష్ణమా | | ప్రభావతీప్రద్యుమ్నం | 1 0 0 |
| చార్యులుంగారు | 1 4 0 | సావిత్రము, పా॥ కృ॥ | 0 5 0 |
| చిత్రనళీయం | 1 4 0 | హార్మోనియం శిక్ష ప్రథమభాగం | |
| గయోపాఖ్యానం | 0 8 0 | ధేరం వేంకటేశ్వరరావు గారిచే | |
| ప్రసన్నయాదవం | 0 8 0 | చేయబడినది | 0 12 0 |
| పారిజాతాపహరణం | 0 8 0 | కాంత | 0 2 0 |
| అభినవరాఘవము | 0 8 0 | పట్టిసపు వేంకటేశ్వర్లుగారిది అద్వైత | |
| వీరమతి మంగిపూడి వేంకటశర్మగారు | 0 10 0 | సుధానిధి 1-3 భాగములు | 1 12 0 |
| పుష్పవేణి | 0 10 0 | డిటో 2 భాగం | 1 0 0 |
| రుక్మిణీకళ్యాణం | 0 8 0 | డిటో 4 భాగం | 1 0 0 |
| బాలవితంతు విలాపం | 0 4 0 | డిటో 5 భాగం | 0 10 0 |
| స్త్రీధర్మబోధిని | 0 4 0 | యన్త్రచింతామణి | 1 0 0 |
| స్త్రీనీతి కథామంజరి | 0 6 0 | పరిపూర్ణబోధ సిద్ధాంతశిరోమణి | 1 0 0 |
| రాజశేఖర నోవెలు | 0 3 0 | శ్రీయోగవాశిష్టసారం | 0 8 0 |
| లలిత | 0 3 0 | సుజ్ఞానదీపము | 0 12 0 |
| వీరమతి చక్రనికథ | 0 8 0 | పరమార్ధసారం | 0 3 0 |
| ద్రౌపది చరిత్ర | 0 3 0 | కపిలసూత్రం | 0 2 0 |
| సీతాదేవి చరిత్ర | 0 4 0 | రామకృష్ణ విలోమకావ్యం | 0 4 0 |
| పుష్పవేణికథ | 0 1 6 | ఆనందలహరి | 0 4 0 |
| సీతాజననం | 0 1 6 | మాధవనిధానం | 2 8 0 |
| ధనాభిరామం నాటకం | 0 8 0 | రసేంద్రచింతామణి | 2 4 0 |

